SEAL

| PAPER CODE | PAPER – I | Question Booklet Number | Question Booklet Number |
| --- | --- | --- | --- |
| 22121 | GENERAL STUDIES AND GENERAL ABILITIES (English and Telugu) | 146393 | 146393 |

**EEA-1222**

*Duration : 150 Minutes* *Max. Marks : 150*

## INSTRUCTIONS TO CANDIDATES

1. Before opening the seal of the Question Booklet check whether the Paper Code printed on it is matching with the Paper Code printed on the Hall Ticket with the respective session. If it is not matching, immediately bring to the notice of the invigilator and obtain the Question Booklet with correct Paper Code.
2. Please check the Question Booklet immediately on opening and ensure that it contains all the 150 multiple choice questions printed on it.
3. Carefully note the Question Booklet No.
4. Separate Optical Mark Reader (OMR) Answer Sheet is supplied to you. The OMR Answer sheet contains boxes for filling Hall Ticket Number, Question Booklet Number, Paper Code, Signature of the Candidate and Invigilator. Fill the boxes with Blue/Black ball point pen only.
5. If there is any defect in the Question Paper Booklet or OMR answer sheet, please ask the invigilator for replacement immediately.
6. Since the answer sheets are to be scanned (valued) with Optical Mark Scanner system, the candidates have to USE BALL POINT PEN (BLUE/BLACK) ONLY for darkening the circles in the OMR Sheet including bubbling the answers. Bubbling with Pencil / Ink Pen /Gel Pen is not permitted in the examination. If any mistake is done by you on the OMR sheet, it will not be replaced.
7. The Question Booklet number is printed on right corner of the cover page of the Test Booklet. Mark your Question Booklet number on side 1 of the OMR Answer Sheet by darkening the appropriate circles with Blue/Black ball point pen.

## అభ్యర్థులకు సూచనలు

1. ప్రశ్నా పత్రం యొక్క సీల్‌ను తెరిచే ముందు దాని పైన ముద్రించబడిన్న పేపర్ కోడ్ ను మీ హాల్‌టికెట్‌లో ముద్రించబడిన ఆ సెషన్‌కు సంబంధించిన పేపర్ కోడ్‌తో సరిపోల్చుకోండి. ఒక వేళ ఆ రెండూ ఒక దానికొకటి భిన్నంగా ఉన్నచో ఆ విషయాన్ని ఇన్విజిలేటర్ దృష్టికి వెంటనే తీసుకెళ్ళి సరైన పేపర్ కోడ్ ఉన్న ప్రశ్నా పత్రాన్ని అడిగి తీసుకోండి.
2. ప్రశ్నా పత్రాన్ని తెరచిన వెంటనే అందులోని 150 ప్రశ్నలు వాటికిచ్చిన ఆప్షన్లు అన్నీ సరిగ్గా ముద్రించబడ్డాయో లేదో జాగ్రత్తగా పరిశీలించండి.
3. క్వెశ్చన్ బుక్‌లెట్ నంబర్‌ను జాగ్రత్తగా పరిశీలించండి.
4. సమాధానాలను గుర్తించడానికి ప్రత్యేకంగా OMR సమాధాన పత్రాన్ని ఇవ్వడం జరుగుతుంది. అందులో హాల్‌టికెట్ నంబరు, క్వెశ్చన్ బుక్‌లెట్ నంబర్, పేపర్ కోడ్, అభ్యర్థి సంతకం, ఇన్విజిలేటర్ సంతకాలకు సంబంధించిన వివరాలు నింపడానికి గడులు కేటాయించబడి ఉంటాయి. గడులను నింపటానికి నీలి/నలుపు (బ్లూ/బ్లాక్) బాల్ పాయింట్ పెన్నులను మాత్రమే ఉపయోగించాలి.
5. ప్రశ్నా పత్రంలో కానీ OMR సమాధాన పత్రంలో కానీ ఏదైనా లోపాలుంటే వాటిని మార్చవలసిందిగా వెంటనే ఇన్విజిలేటర్‌ను కోరవచ్చు.
6. సమాధాన పత్రాలను ఆప్టికల్ మార్క్ స్కానర్ పరీక్షా పద్ధతిలో మూల్యాంకనం చేస్తారు కాబట్టి దానిపైన ఉన్న వృత్తాలను (జవాబులకు సంబంధించిన వృత్తాలతో సహా) నింపటానికి బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్నులను మాత్రమే ఉపయోగించాలి. పెన్సిల్ లేదా ఇంకు పెన్ను లేదా జెల్ పెన్నులతో బబ్లింగ్ చేయటం పరీక్షలో అనుమతించబడదు. OMR పత్రంలో అభ్యర్థి తప్పులు రాసిన/దిద్దిన యెడల దానిని మార్చి ఇంకొకటి ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వటం జరగదు.
7. ప్రశ్నా పత్రం పై క్వెశ్చన్ బుక్‌లెట్ నంబర్ ముద్రించబడి ఉంటుంది. ఇది ప్రశ్నా పత్రం కవర్ పేజీ పై కుడి మూలన ముద్రించబడి ఉంటుంది. ఈ క్వెశ్చన్ బుక్‌లెట్ నంబర్‌ను మీ సమాధాన పత్రం యొక్క సైడ్– 1 లో దానికి కేటాయించబడిన స్థలంలో బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్నుతో జాగ్రత్తగా నింపాలి.

SEAL

www.sakshieducation.com



SEAL

*Example to fill up the* Question Booklet number.

*If your Question Booklet number is 102365, please fill as shown below :*

**Question Booklet No.**




If you have not darkened the Question Booklet number at side 1 of the OMR Answer Sheet your Answer Sheet will be invalidated without any further notice. If it is darkened in a way that it leads to discrepancy in determining the exact Question Booklet number, then it may lead to wrong result / rejection of the Answer Sheet and candidate himself / herself will be responsible for the same.

8. Each question is followed by 4 answer choices. Of these, you have to select one correct answer and mark it on the Answer sheet by darkening the appropriate circle for the question. If more than one circle is darkened, that answer will not be valued at all. Use Blue/Black Ball point pen to fill the circle completely. Make no other stray marks.

   e.g. : If the answer for Question No. 1 is Answer choice (2), it should be marked as follows :




9. Mark your Hall Ticket No. as given in the Hall Ticket with Blue/Black Ball point pen by darkening appropriate circles in side 1 of the OMR Answer Sheet. Incorrect/ not encoding of Hall Ticket no. will lead to invalidation of your Answer Sheet and also will lead to rejection of your candidature without any further notice.

   **Example** : If the Hall Ticket No. is 1309102001, fill as shown below :

**Hall Ticket Number**




10. Get the signature of the Invigilator affixed in the space provided in the answer sheet. Candidate should sign in the space provided in the OMR Answer Sheet.

క్వశ్చన్ బుక్‌లెట్ నంబర్ నింపడానికి

ఉదా : ఒకవేళ మీ క్వశ్చన్ బుక్‌లెట్ నంబర్ 102365 అయితే దాన్ని కింది విధంగా నింపాలి.

**Question Booklet No.**




OMR సమాధాన పత్రం యొక్క సైడ్–1 లో మీ క్వశ్చన్ బుక్‌లెట్ నంబర్‌ను నింపక పోయినచో ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే మీ సమాధాన పత్రం మూల్యాంకనం నిలిపివేయబడును. ఒకవేళ దానిని సరిగ్గా గుర్తించేలా నింపక పోయినచో ఫలితం తప్పుగా వచ్చే అవకాశం లేదా మీ సమాధాన పత్రం తిరస్కరించబడే అవకాశం వుంటుంది. దానికి అభ్యర్థే పూర్తి బాధ్యత వహించాల్సి వుంటుంది.

8. ప్రతి ప్రశ్నకు నాలుగు ఐచ్ఛికాలు ఇవ్వబడతాయి. వీటిలో ఒకదానిని సమాధానంగా ఎంచుకోవాలి. సమాధాన పత్రంలో దానికి సంబంధించిన వృత్తాన్ని నింపవలెను. ఒకటి కన్నా ఎక్కువ వృత్తాలను నింపినచో ఆ సమాధానం పరిగణించబడదు. వృత్తాలను పూర్తిగా నింపటానికి బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్నులను మాత్రమే ఉపయోగించాలి. మరే విధమైన గీతలు గీయటం గాని మరకలను అంటించటం గాని చేయరాదు.

   ఉదా : 1 వ ప్రశ్నకు సమాధానం (2) అయితే దాన్ని ఈ క్రింది విధంగా నింపాలి.




9. హాల్‌టికెట్‌లో ఇవ్వబడిన హాల్‌టికెట్ నంబర్‌ను బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్నుతో OMR సమాధాన పత్రపు సైడ్–1 లో ఇవ్వబడిన సరియైన వృత్తాలలో నింపాలి. హాల్‌టికెట్ నంబర్‌ను తప్పుగా నింపటం లేదా అస్సలు నింపకపోయినచో మీ సమాధాన పత్రం మూల్యాంకనం చేయబడదు మరియు మీ అభ్యర్థిత్వం ఎటువంటి నోటీస్ ఇవ్వకుండానే తిరస్కరించబడును.

   ఉదా : హాల్‌టికెట్ నంబరు 1309102001 అయితే ఈ క్రింది విధంగా నింపాలి.

**Hall Ticket Number**




10. సమాధాన పత్రంలో కేటాయించబడిన స్థలంలో ఇన్విజిలేటర్ సంతకం తీసుకోవాలి. అభ్యర్థి కూడా OMR సమాధాన పత్రంలో కేటాయించిన స్థలంలో తప్పనిసరిగా సంతకం చేయాలి.

www.sakshieducation.com

11. Rough work should be done only in the space provided for that purpose in the Question Paper Booklet. No other loose sheet of paper will be allowed into the Examination Hall except Hall Ticket.
12. Do not mark answer choices on the Question Booklet. Violation of this will be viewed seriously.
13. In case of any discrepancy between English and Telugu Version of the questions (in Bilingual Paper), English Version of the question shall be treated as final.
14. Use of Calculators, Mathematical Tables, Log Books, Pagers, Cell Phones or any other electronic gadgets is strictly prohibited.
15. The candidate should write the Booklet number and Sign in the space provided in the Nominal Rolls while ensuring the Bio-data printed against his/ her name is correct.
16. No candidate should leave the examination hall until completion of examination time.
17. Before leaving the examination hall, the candidate should hand over the OMR Answer Sheet to the Invigilator, failing which action will be taken for malpractice.
18. Candidates are permitted to take away the Question Paper with them after completion of the exam.
19. The OMR Answer Sheet will be invalidated, if the candidate :
    i. writes the Hall Ticket No. in any other place of OMR sheet, except in the space provided for the purpose.
    ii. writes irrelevant matter, including the religious symbols, words, prayers or any communication whatsoever, in any place of the OMR answer sheet.
    iii. uses other than Blue/ Black ball point pen to darken the circles.
    iv. forgets to bubble the Question Booklet number or bubble multiple circles in a row while filling the Question Booklet No. or bubble Hall Ticket No. other than allotted to him/ her.
    v. resorts to wrong/erroneous/incomplete bubbling of circles or using ✔ or ✕ in the circles.
    vi. uses whitener on the answer sheet.
    vii. attempts any type of tampering (rubbing the circles with chalk powder/ scratching the circles with razors etc.) on the OMR Answer Sheet.
    viii. adopts any method of malpractice.
20. No correspondence will be entertained in this matter by the commission, if the Answer Sheet is invalidated or his / her candidature is rejected due to the above reasons.
21. The digital copy of OMR Answer Sheets will be made available in the Commission's website after completion of the Image Scanning.

11. ప్రశ్నా పత్రంలో కేటాయించిన స్థలంలో మాత్రమే చిత్తు పని చేయవలెను. పరీక్ష గదిలోకి హాల్‌టికెట్ తప్ప మరే ఇతర విడి కాగితాలు అనుమతించబడవు.
12. ప్రశ్నా పత్రాలలో సమాధానాలను గుర్తుపెట్టడం తీవ్రంగా పరిగణించబడును.
13. ద్వి భాషా ప్రశ్నా పత్రము నందు ఇంగ్లీష్ వర్షన్ మరియు తెలుగు వర్షన్‌ల మధ్య ఏదైనా వ్యత్యాసం ఉంటే, ఇంగ్లీష్ వర్షన్‌లో ఉన్నదే అంతిమంగా పరిగణించబడుతుంది.
14. పరీక్ష గదిలో కాలిక్యులేటర్లు, మాథమాటికల్ టేబుల్స్, లాగ్ బుక్స్, పేజర్స్, సెల్ ఫోన్స్ లేదా ఏ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను ఉపయోగించడం నిషిద్ధం.
15. నామినల్ రోల్స్‌లో ముద్రించబడిన తన వ్యక్తిగత వివరాలు సరియైనవని ధృవీకరించుకున్న తర్వాత అభ్యర్థి తనకివ్వబడిన ప్రశ్నాపత్రం యొక్క క్వెశ్చన్ బుక్‌లెట్ నంబర్‌ను నామినల్ రోల్‌లో దానికై కేటాయించబడిన స్థలంలో రాసి సంతకం చెయ్యాలి.
16. పరీక్ష పూర్తయ్యే వరకు ఏ ఒక్క అభ్యర్థి కూడా పరీక్ష గదిని విడచి వెళ్ళటానికి అనుమతించబడదు.
17. పరీక్ష అనంతరం పరీక్ష గది నుండి బయటకు వెళ్ళే ముందు ప్రతి అభ్యర్థి OMR సమాధాన పత్రాన్ని ఇన్విజిలేటర్‌కు తప్పనిసరిగా అప్పగించి వెళ్ళాలి. లేనిచో అతని పై మాల్ ప్రాక్టీస్ కింద చర్యలు తీసుకోబడును.
18. పరీక్ష అనంతరం ప్రశ్నా పత్రాన్ని అభ్యర్థులు తమ వెంట తీసుకొని వెళ్ళవచ్చు.
19. ఒక అభ్యర్థి క్రింది ఏ చర్యలకు పాల్పడినను అతని సమాధాన పత్రం మూల్యాంకనం చేయబడదు.
    i. OMR సమాధాన పత్రం పై హాల్‌టికెట్ నంబరును దానికి కేటాయించిన స్థలంలో కాక ఏ ఇతర స్థలంలో రాసినను,
    ii. పరీక్షకు ఏమాత్రం సంబంధం లేని విషయం ఉదా : మత సంబంధ చిహ్నాలు, పదాలు, ప్రార్థనలు లేదా ఏ ఇతర సమాచారాన్నైనా జవాబు పత్రం పై రాసినట్లయితే,
    iii. వృత్తాలను నింపటానికి బ్లూ/బ్లాక్ బాల్ పాయింట్ పెన్నులను కాక ఏ ఇతర పెన్నులను ఉపయోగించినా,
    iv. క్వెశ్చన్ బుక్‌లెట్ నంబర్ లేదా హాల్‌టికెట్ నంబర్‌లను బబ్లింగ్ చేయటం మరచిపోయినను లేదా క్వెశ్చన్ బుక్‌లెట్ నంబర్‌ను నింపే సమయంలో ఒక వరుసలోని ఒకటి కన్నా ఎక్కువ వృత్తాలను నింపినా. అభ్యర్థి తనకు కేటాయించిన హాల్‌టికెట్ నంబర్ కాక ఇతర హాల్‌టికెట్ నంబరును కానీ బబ్లింగ్ చేసినచో,
    v. సమాధాన పత్రం పై వృత్తాలను తప్పుగా/అసంపూర్ణంగా నింపినచో లేక ✔ లేదా ✕ వంటి గుర్తులను వృత్తాలలో గీసినచో,
    vi. సమాధాన పత్రంలో తెల్ల సిరా (వైట్నర్)ను ఉపయోగించినచో,
    vii. సమాధాన పత్రం పై వృత్తాలను చాక్ పీస్ పౌడర్‌తో రుద్దటం, బ్లేడ్‌తో గీయటం వంటి చర్యలకు పాల్పడినట్లయితే,
    viii. ఏ విధమైన మాల్ ప్రాక్టీస్ పద్ధతులను అవలంబించినను,
20. పై ఏ కారణంవల్లనైననూ అభ్యర్థుల యొక్క సమాధాన పత్రాలు మూల్యాంకనం చేయబడకపోయినా లేదా వారి అభ్యర్థిత్వం రద్దు చేయబడినా, ఈ విషయంలో కమిషన్‌తో ఏ విధమైన ఉత్తర ప్రత్యుత్తరములకు అనుమతించబడదు.
21. పరీక్షకు హాజరైన అందరి అభ్యర్థుల OMR సమాధాన పత్రాల యొక్క డిజిటల్ కాపీలు, ఇమేజ్ స్కానింగ్ అయిన తర్వాత కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచబడును.

www.sakshieducation.com

1. Which of the following districts are <u>NOT</u> covered under the 'land purchase scheme' for the poor dalits in Telangana ?
   A. Bhadradri Kothagudem
   B. Hyderabad
   C. Yadadri Bhuvanagiri
   D. Rangareddy
   E. Medchal-Malkajgiri

   Choose the correct answer.
   (1) C, D and E only
   (2) A, B and E only
   (3) A, B, D and E only
   (4) B, C and D only

2. A person suspected to be affected with COVID records a temperature of 106°F. What would be the reading on a Celsius thermometer ?
   (1) 41.5° C (2) 40.55° C
   (3) 42.5° C (4) 41.11° C

3. As per NITI Aayog Social Inclusion Sector Report July 2021, more than half of all multidimensionally poor individuals in India live in the following states.
   A. Bihar
   B. Jharkhand
   C. Maharashtra
   D. Madhya Pradesh
   E. Uttar Pradesh

   Select the correct answer.
   (1) A, B, D and E only
   (2) A, B and C only
   (3) C, D and E only
   (4) A, B, C and E only

1. తెలంగాణలోని పేద దళితుల కోసం 'భూమి కొనుగోలు పథకం' కింది జిల్లాలలో వేటికి <u>వర్తించదు</u> ?
   A. భద్రాద్రి కొత్తగూడెం
   B. హైదరాబాద్
   C. యాదాద్రి భువనగిరి
   D. రంగారెడ్డి
   E. మేడ్చల్-మల్కాజ్‌గిరి

   సరియైన సమాధానాన్ని ఎంపిక చేయండి.
   (1) C, D మరియు E మాత్రమే
   (2) A, B మరియు E మాత్రమే
   (3) A, B, D మరియు E మాత్రమే
   (4) B, C మరియు D మాత్రమే

2. కోవిడ్‌తో ప్రభావితమైనట్లు అనుమానించబడిన వ్యక్తి 106°F ఉష్ణోగ్రతను నమోదు చేస్తాడు. సెల్సియస్ థర్మామీటర్‌లో రీడింగ్ ఎలా ఉంటుంది ?
   (1) 41.5°C (2) 40.55°C
   (3) 42.5°C (4) 41.11°C

3. నీతి ఆయోగ్ సోషల్ ఇంక్లూజన్ సెక్టార్ రిపోర్ట్ జూలై 2021 ప్రకారం, భారతదేశంలోని బహుకోణ పేద జనాభాలో సగానికి పైగా ఈ క్రింది రాష్ట్రాలలో నివసిస్తున్నారు.
   A. బీహార్
   B. జార్ఖండ్
   C. మహారాష్ట్ర
   D. మధ్య ప్రదేశ్
   E. ఉత్తర ప్రదేశ్

   సరియైన సమాధానాన్ని ఎంపిక చేయండి.
   (1) A, B, D మరియు E మాత్రమే
   (2) A, B మరియు C మాత్రమే
   (3) C, D మరియు E మాత్రమే
   (4) A, B, C మరియు E మాత్రమే

www.sakshieducation.com

4. Match the following Urban Local Bodies of Telangana with the awards received by these bodies during Swachh Survekshan – 2021.

| **Urban Local Body** | **Award** |
|---|---|
| A. Sircilla | 1. Cleanest City |
| B. Ibrahimpatnam | 2. Self-Sustaining City |
| C. Kosgi | 3. Innovation and Best Practices |
| D. Siddipet | 4. Fastest Mover City |

Choose the correct pairs.
(1) A-1; B-4; C-3; D-2
(2) A-2; B-4; C-1; D-3
(3) A-3; B-4; C-1; D-2
(4) A-1; B-3; C-2; D-4

5. Which one of the following is <u>WRONGLY</u> matched ?
(1) Atrafbalda : Hyderabad
(2) Indur : Nizamabad
(3) Elgandal : Karimnagar
(4) Gulshanabad : Secunderabad

6. Three bulbs A, B and C in an examination hall glow with more brightness, medium brightness and less brightness respectively. Which of the three bulbs has a large resistance ?
(1) Bulb B
(2) Bulb C
(3) The three bulbs – A, B and C – have the same resistance
(4) Bulb A

7. The Personal Data Protection (PDP) Bill, 2019 was framed on the recommendations of which Committee ?
(1) Rangarajan Committee
(2) Vivek Oberoi Committee
(3) B. N. Srikrishna Committee
(4) Santhanam Committee

4. స్వచ్ఛ సర్వేక్షన్–2021కాలంలో కింది తెలంగాణ పట్టణ స్థానిక సంస్థలను అవి పొందిన బహుమతులతో జతపరచండి.
No Ans

| **పట్టణ స్థానిక సంస్థ** | **అవార్డు** |
|---|---|
| A. సిరిసిల్ల | 1. అతి పరిశుభ్రమైన పట్టణం |
| B. ఇబ్రహీంపట్నం | 2. స్వయం సుస్థిర పట్టణం |
| C. కొస్గి | 3. నవకల్పన (ఇన్నోవేషన్), ఉత్తమ ఆచరణలు (ప్రాక్టీసెస్) |
| D. సిద్దిపేట | 4. అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న (మూవర్) పట్టణం |

సరైన జతలను ఎంపిక చేయండి.
(1) A-1; B-4; C-3; D-2
(2) A-2; B-4; C-1; D-3
(3) A-3; B-4; C-1; D-2
(4) A-1; B-3; C-2; D-4

5. కింది వాటిలో ఏది <u>తప్పుగా</u> జతపరచబడింది ?
(1) అత్రఫ్‌బల్దా : హైదరాబాద్
(2) ఇందూరు : నిజామాబాద్
(3) ఎల్గందల్ : కరీంనగర్
(4) గుల్షనాబాద్ : సికింద్రాబాద్

6. ఒక పరీక్ష గదిలో ఉన్న మూడు విద్యుద్దీపాలు A, B మరియు C వరుసగా అధిక ప్రకాశంతో, మధ్యమ ప్రకాశంతో మరియు తక్కువ ప్రకాశంతో వెలుగుతున్నాయి. ఆ మూడు విద్యుద్దీపాలలో దేనికి ఎక్కువ విద్యున్నిరోధము ఉంటుంది ?
(1) విద్యుద్దీపము B
(2) విద్యుద్దీపము C
(3) మూడు విద్యుద్దీపాలు – A, B మరియు C– ఒకే విద్యున్నిరోధాన్ని కలిగియుంటాయి
(4) విద్యుద్దీపము A

7. వ్యక్తిగత డేటా రక్షణ (PDP) బిల్లు, 2019 ఏ కమిటీ సిఫార్సుల మేరకు రూపొందించబడింది ?
(1) రంగరాజన్ కమిటీ
(2) వివేక్ ఒబెరాయ్ కమిటీ
(3) బి ఎన్ శ్రీకృష్ణ కమిటీ
(4) సంతానం కమిటీ

www.sakshieducation.com



P.T.O.

8. Which of the following political parties promised bifurcation of state of Andhra Pradesh in 2009 elections ?
   A. Indian National Congress
   B. Telugu Desham Party
   C. Communist Party of India (Marxist)
   D. All India Majlis-e-Ittehadul Muslimeen

   Select the correct answer.
   (1) A, B and D only
   (2) A, C and D only
   (3) A, B, C and D
   (4) A, B and C only

9. Six members of a family M, N, O, P, Q and R are travelling together. N is the son of O but O is not the mother of N. M and O are married couple. Q is the brother of O. P is the daughter of M. R is the brother of N. How many male members are there in the family, travelling ?
   (1) 2 (2) 3
   (3) 4 (4) 1

10. Arrange the following districts of Telangana in descending order on the basis of the percentage of SC population as per 2011 Census.
   A. Jagtial
   B. Jangaon
   C. Mancherial
   D. Peddapalli

   Choose the correct order.
   (1) D, B, A, C (2) C, A, B, D
   (3) A, D, B, C (4) C, B, D, A

11. A dice with six faces is marked with six numbers 1, 2, 3, 4, 5 and 6. This dice is rolled three times and three positions are shown as below. What is the number opposite to 1 ?




   (1) 6 (2) 5
   (3) 4 (4) 2

8. ఈ క్రింది ఏ రాజకీయ పార్టీలు 2009 ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనకు హామీని ఇచ్చాయి ?
   A. భారత జాతీయ కాంగ్రెస్
   B. తెలుగు దేశం పార్టీ
   C. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
   D. ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తేహాదుల్ ముస్లిమీన్.

   సరియైన సమాధానాన్ని ఎంపిక చేయండి.
   (1) A, B మరియు D మాత్రమే
   (2) A, C మరియు D మాత్రమే
   (3) A, B, C మరియు D
   (4) A, B మరియు C మాత్రమే

9. ఒక కుటుంబంలోని ఆరుగురు సభ్యులు M, N, O, P, Q మరియు R కలిసి ప్రయాణిస్తున్నారు. O కుమారుడు N, కానీ O మాత్రం N కి తల్లి కాదు. M మరియు O వివాహిత జంట Q, O యొక్క సోదరుడు. P, M యొక్క కుమార్తె. N యొక్క సోదరుడు R ఆ కుటుంబంలో ఎంతమంది పురుషులు ప్రయాణిస్తున్నారు ?
   (1) 2 (2) 3
   (3) 4 (4) 1

10. 2011 జనాభా లెక్కల ప్రకారం, ఎస్సీ (SC) జనాభా శాతం ఆధారంగా తెలంగాణలోని కింది జిల్లాలను అవరోహణ క్రమంలో అమర్చండి.
   A. జగిత్యాల
   B. జనగాం
   C. మంచిర్యాల
   D. పెద్దపల్లి

   సరైన క్రమాన్ని ఎంపిక చేయండి.
   (1) D, B, A, C (2) C, A, B, D
   (3) A, D, B, C (4) C, B, D, A

11. ఒక పాచిక యొక్క ఆరు ముఖాలపై 1, 2, 3, 4, 5, 6 అనే ఆరు సంఖ్యలు వేయబడ్డాయి. ఈ పాచికను మూడు సార్లు దొర్లించినప్పుడు దాని యొక్క మూడు భంగిమలు క్రింది విధంగా ఉంటే, 1 కి అభిముఖంగా ఉన్న సంఖ్య ఏది ?




   (1) 6 (2) 5
   (3) 4 (4) 2

www.sakshieducation.com

12. Which one of the following was the earliest capital of Satavahanas ?
(1) Pratisthanapuram/Paithan
(2) Kotilingala
(3) Amaravati
(4) Dhanyakatakam/Dharanikota

13. What will be the 7th term in the following series ?
4, 16, 64, 256,…
(1) 16,384
(2) 65,536
(3) 32,768
(4) 4,096

14. Two statements are given below followed by two conclusions numbered as I and II. Consider the given statements as true even if they seem to be not. After reading all the conclusions conform which of the given conclusion(s) logically follow(s), disregarding commonly known facts.
**Statements** : Some Dogs are Cats.
No Cat is Tiger.
**Conclusions** :
I. Some Cats are not Dogs.
II. Some Tigers are Cats.
(1) Only conclusion II follows
(2) Both I and II follow
(3) Neither I nor II follows
(4) Only conclusion I follows

15. Hepatitis-A is caused by
(1) A virus that spreads through air
(2) A virus that spreads through contact with animals
(3) A bacterium that spreads through fecal matter
(4) A virus that spreads through food and water

12. ఈ కింది వాటిలో శాతవాహనుల మొట్ట మొదటి రాజధాని ఏది ?
(1) ప్రతిష్ఠానపురం/పైథాన్
(2) కోటిలింగాల
(3) అమరావతి
(4) ధాన్యకటకం/ధరణికోట

13. క్రింది శ్రేణిలో వచ్చే 7 వ సంఖ్యని కనుగొనండి.
4, 16, 64, 256, ...
(1) 16,384
(2) 65,536
(3) 32,768
(4) 4,096

14. క్రింది రెండు ప్రకటనలు, I మరియు II అనే రెండు ముగింపులు (నిర్ణయాలు) ఇవ్వబడ్డాయి. ఇచ్చిన ప్రకటనలు నిజం కానప్పటికీ వాటిని నిజంగా పరిగణించండి. అన్ని ముగింపులు చదివిన తర్వాత, సాధారణంగా తెలిసిన వాస్తవాలను విస్మరించి, తార్కికంగా అనుసరించే ముగింపు(ల)లో ఏది అనుగుణంగా ఉంటుందో గుర్తించండి ?
ప్రకటనలు : కొన్ని కుక్కలు పిల్లులు.
ఏ పిల్లీ పులి కాదు
ముగింపులు (నిర్ణయాలు) :
I. కొన్ని పిల్లులు కుక్కలు కావు
II. కొన్ని పులులు పిల్లులు
(1) ముగింపు II మాత్రమే అనుసరిస్తుంది
(2) ముగింపులు I, II రెండూ అనుసరిస్తాయి
(3) ముగింపులు I, II లు రెండూ అనుసరించడం లేదు
(4) ముగింపు I మాత్రమే అనుసరిస్తుంది

15. హెపటైటిస్ – A దీని వల్ల వస్తుంది ?
(1) గాలి ద్వారా వ్యాపించే వైరస్
(2) జంతువులతో సంపర్కం ద్వారా వ్యాపించే వైరస్
(3) మల పదార్థం ద్వారా వ్యాపించే బ్యాక్టీరియా
(4) ఆహారం, నీటి ద్వారా వ్యాపించే వైరస్

www.sakshieducation.com



P.T.O.

16. In the following diagram, circle, square, triangle and rectangle represent for engineers, hard-working, urban and honest respectively. How many hardworking honest people, who are non-urban and non-engineering are there ?




(1) 8 (2) 3
(3) 7 (4) 9

17. Monazite is an ore of :
(1) Thorium
(2) Zirconium
(3) Iron
(4) Titanium

18. Consider the following statements with reference to Right to Education (RTE) Act, 2009:

A. It aims to provide primary education to all children aged 6 to 14 years.

B. It mandates 30% reservation for disadvantaged sections of the society.

Select the correct statement/s.
(1) B only
(2) Both A and B
(3) Neither A nor B
(4) A only

16. కింది చిత్రంలో వృత్తం, చతురస్రం, త్రిభుజం, దీర్ఘచతురస్రం వరుసగా ఇంజినీర్లు, కష్టపడి పనిచేసే వారు, పట్టణ నివాసితులు, నిజాయితీపరులకి ప్రాతినిధ్యం వహిస్తాయి. పట్టణ నివాసితులు కాకుండా, ఇంజినీర్లు కాకుండా, కష్టపడి పనిచేసే నిజాయితీపరులు ఎంత మంది ఉన్నారు ?




(1) 8 (2) 3
(3) 7 (4) 9

17. మోనజైట్ దీని యొక్క ముడి ఖనిజం (ధాతువు) :
(1) థోరియం
(2) జిర్కోనియం
(3) ఐరన్
(4) టైటానియం

18. విద్యా హక్కు (RTE) చట్టం, 2009 కి సంబంధించి క్రింది వ్యాఖ్యలను పరిగణించండి.

A. 6 నుండి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ప్రాథమిక విద్యను అందించడం దీని లక్ష్యం.

B. ఇది సమాజంలోని వెనుకబడిన వర్గాలకు 30% రిజర్వేషన్లను తప్పనిసరి చేస్తుంది.

సరైన వ్యాఖ్య(ల) ను ఎంపిక చేయండి.
(1) B మాత్రమే
(2) A మరియు B రెండూ
(3) A మరియు B రెండూ కావు
(4) A మాత్రమే

www.sakshieducation.com

19. The new 'Industrial Policy Framework, 2014' of Telangana was driven by the goal consisting of

A. Incorporate
B. Incubate
C. Inculcate
D. Innovate

Choose the correct answer.

(1) A, B and D only
(2) B, C and D only
(3) A and D only
(4) A and B only

20. If AFHG is coded as INPO, then how RKID will be coded as ?

(1) ZLSQ (2) AGFD
(3) ZSQL (4) ZSLQ

21. What is the principle involved in the formation of mirages ?

(1) Total internal reflection of light
(2) Scattering of light
(3) Dispersion of light
(4) Interference of light

22. Find the wrong number in the following series.

8, 12, 26, 28, 56, 60, 120, …

(1) 28 (2) 26
(3) 56 (4) 12

23. Study the following sequence carefully. How many letters are immediately preceded by a number and immediately followed by a symbol ?

P%R15H*MTE3BSVNKA8W162G#UH7JA9LY

(1) 2 (2) 3
(3) 4 (4) 1

19. తెలంగాణ నూతన 'పారిశ్రామిక విధాన చట్రం (ఫ్రేమ్ వర్క్), 2014' లక్ష్యం (గోల్) కింది అంశాలతో కూడి ఉంది

A. సంలీనించు (Incorporate)
B. ఆరంభించు (Incubate)
C. దృఢపరచు (Inculcate)
D. ఆవిష్కరించు (Innovate)

సరియైన సమాధానాన్ని ఎంపిక చేయండి.

(1) A, B మరియు D మాత్రమే
(2) B, C మరియు D మాత్రమే
(3) A మరియు D మాత్రమే
(4) A మరియు B మాత్రమే

20. AFHG ని INPO గా కోడ్ చేస్తే, అదే కోడ్‌లో 'RKID' ని ఎలా కోడ్ చేయాలి ?

(1) ZLSQ (2) AGFD
(3) ZSQL (4) ZSLQ

21. ఎండమావులు ఏర్పడటంలో ఇమిడియున్న సూత్రము ఏమిటి ?

(1) కాంతి సంపూర్ణాంతర పరావర్తనము
(2) కాంతి పరిక్షేపణం
(3) కాంతి విక్షేపణము
(4) కాంతి వ్యతికరణము

22. క్రింది శ్రేణిలో తప్పుగా ఇవ్వబడిన సంఖ్యను కనుగొనండి.

8, 12, 26, 28, 56, 60, 120, .....

(1) 28 (2) 26
(3) 56 (4) 12

23. క్రింది శ్రేణిని జాగ్రత్తగా అధ్యయనం చేయండి. ముందు తక్షణమే ఒక సంఖ్య మరియు తర్వాత వెంటనే ఒక గుర్తు గల అక్షరాలు ఎన్ని ?

P%R15H*MTE3BSVNKA8W162G#UH7JA9LY

(1) 2 (2) 3
(3) 4 (4) 1

www.sakshieducation.com

24. The following line graph gives the ratio of the amounts of imports of a company to the amounts of exports of that company over the period from 2015 to 2021. If the imports of the company in 2018 was Rs. 272 crores, the exports from the company (in Rs. crores) in 2018 was

24. దిగువ ఇవ్వబడిన లైన్ గ్రాఫ్ 2015 నుండి 2021 మధ్య కాలంలో, ఒక కంపెనీ దిగుమతుల మొత్తాలకు, ఆ కంపెనీ చేసిన ఎగుమతుల మొత్తాలకు మధ్యగల నిష్పత్తిని తెలియజేస్తుంది. ఒక వేళ 2018 లో కంపెనీ దిగుమతులు రూ. 272 కోట్లు అయితే, 2018 లో ఆ కంపెనీ యొక్క ఎగుమతులు (కోట్ల రూ.లలో) ?




(1) 300.6
(2) 217.6
(3) 215.6
(4) 330.6

(1) 300.6
(2) 217.6
(3) 215.6
(4) 330.6

25. Which of the following handicrafts related statements pertaining to Telangana are correct ?

A. Since 2015, Telangana State Handicrafts Development Corporation has been using Charminar trade mark.

B. Ushegaon village in undivided district of Adilabad is known for Dokra metal artefacts.

C. Nirmal furniture received Geographical Indication (GI) Rights in 2012.

Choose the correct statement(s).

(1) A and B only
(2) B only
(3) A and C only
(4) A, B and C

25. తెలంగాణ హస్తకళలకు సంబంధించిన కింది వ్యాఖ్యలలో సరియైనది/వి ఏది/వి ?

A. 2015 నుండి తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చార్మినార్ ట్రేడ్ మార్క్‌ను ఉపయోగిస్తుంది.

B. అవిభక్త ఆదిలాబాద్ జిల్లాలోని ఉషేగావ్ గ్రామం డోక్రా లోహ కళాఖండాలకు పేరు/ప్రసిద్ధి గాంచింది.

C. నిర్మల్ ఫర్నీచర్ జియోగ్రాఫికల్ ఇండికేషన్ (GI) హక్కులను 2012 లో పొందింది.

సరైన వ్యాఖ్యలను ఎంపిక చేయండి.

(1) A మరియు B మాత్రమే
(2) B మాత్రమే
(3) A మరియు C మాత్రమే
(4) A, B మరియు C

www.sakshieducation.com

26. Who among the following supported for the cause of formation of separated Telangana state ?

A. Chandra Shekar
B. V. P. Singh
C. Mamata Banerjee
D. Sharad Pawar

Select the correct answer.

(1) A, C and D only
(2) A, B and D only
(3) B, C and D only
(4) A, B and C only

27. Arrange the following events of the Indian National Movement in the chronological order of their occurring :

A. Chauri Chaura Incident
B. Rowlatt Satyagraha
C. Champaran Satyagraha
D. Mopalah Rebellion

Choose the correct answer.

(1) C, A, D, B (2) D, A, C, B
(3) B, D, C, A (4) A, C, D, B

28. What is the angle between the minute hand and the hour hand of a clock when the time is 8.30 am ?

(1) 75° (2) 60°
(3) 105° (4) 85°

29. Match the following :

| Physical Quantity | Unit |
|---|---|
| A. Quantity of matter | 1. Watt |
| B. Power | 2. Mol |
| C. Electrical resistivity | 3. Knot |
| D. Speed | 4. Ohm meter |

Choose the correct answer.

(1) A-2, B-1, C-4, D-3
(2) A-2, B-1, C-3, D-4
(3) A-4, B-2, C-1, D-3
(4) A-1, B-2, C-3, D-4

26. ఈ క్రింది వారిలో ఎవరు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతునిచ్చారు ?

A. చంద్ర శేఖర్
B. వి.పి. సింగ్
C. మమత బెనర్జీ
D. శరద్ పవార్

సరియైన సమాధానాన్ని ఎంపిక చేయండి.

(1) A, C మరియు D మాత్రమే
(2) A, B మరియు D మాత్రమే
(3) B, C మరియు D మాత్రమే
(4) A, B మరియు C మాత్రమే

27. భారత జాతీయ ఉద్యమంలోని క్రింది సంఘటనలను అవి సంభవించిన కాలక్రమానుసారం అమర్చండి.

A. చౌరీ చౌరా సంఘటన
B. రౌలత్ సత్యాగ్రహం
C. చంపారన్ సత్యాగ్రహం
D. మోపలా తిరుగుబాటు.

సరైన జవాబును ఎంచుకోండి.

(1) C, A, D, B (2) D, A, C, B
(3) B, D, C, A (4) A, C, D, B

28. సమయం ఉదయం 8.30 అయినప్పుడు ఒక గడియారం యొక్క నిమిషం ముల్లు, గంట ముళ్ళ మధ్య కోణం ఎంత ?

(1) 75° (2) 60°
(3) 105° (4) 85°

29. క్రింది వాటిని జతపర్చండి :

| భౌతిక రాశి | ప్రమాణము |
|---|---|
| A. పదార్థ రాశి | 1. వాట్ |
| B. సామర్థ్యము | 2. మోల్ |
| C. విద్యుత్ నిరోధకత | 3. నాట్ |
| D. వడి | 4. ఓమ్ మీటర్ |

సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి.

(1) A-2, B-1, C-4, D-3
(2) A-2, B-1, C-3, D-4
(3) A-4, B-2, C-1, D-3
(4) A-1, B-2, C-3, D-4

www.sakshieducation.com

30. The Pie chart given below represents the monthly domestic expenditure of a family in percentages. How many times the monthly expenditure for food is greater than monthly expenditure of entertainment and loan combined together ?

30. దిగువ ఇవ్వబడిన పై (pie) చార్ట్, ఒక కుటుంబం యొక్క నెలవారీ గృహ వ్యయాన్ని, శాతాల్లో సూచిస్తుంది. వినోదం, రుణాలకు కలిపి చేసిన నెలవారీ ఖర్చు కంటే, ఆహారం కోసం చేసిన నెలవారీ ఖర్చు ఎన్ని రెట్లు ఎక్కువ ?




(1) 1.65 (2) 1.75
(3) 1.80 (4) 1.55

(1) 1.65 (2) 1.75
(3) 1.80 (4) 1.55

www.sakshieducation.com

31. Match the following authors with their works :

| Author | Work |
|---|---|
| A. Devaraju Maharaju | 1. Enimido Adugu |
| B. Boya Jangaiah | 2. Kadupu Kotha |
| C. Ampasayya Naveen | 3. Matti Vasanalu |
| D. Panjala Jagannadham | 4. Cheemalu |

Choose the correct answer.

(1) A-3; B-1; C-2; D-4
(2) A-2; B-4; C-1; D-3
(3) A-4; B-1; C-2; D-3
(4) A-1; B-2; C-3; D-4

31. కింది రచయితలను వారి రచనలతో జతపరచండి.

| రచయిత | రచన |
|---|---|
| A. దేవరాజు మహారాజు | 1. ఎనిమిదో అడుగు |
| B. బోయ జంగయ్య | 2. కడుపు కోత |
| C. అంపశయ్య నవీన్ | 3. మట్టి వాసనలు |
| D. పంజాల జగన్నాథం | 4. చీమలు |

సరియైన సమాధానాన్ని ఎంపిక చేయండి.

(1) A-3; B-1; C-2; D-4
(2) A-2; B-4; C-1; D-3
(3) A-4; B-1; C-2; D-3
(4) A-1; B-2; C-3; D-4

32. With reference to the Central Bureau of Investigation (CBI), consider the following statements :

A. It functions under the Department of Personnel, Ministry of Personnel, Public Grievances and Pensions, Government of India.

B. The CBI derives power to investigate from the Delhi Special Police Establishment Act, 1946.

Select the correct statement/s.

(1) B only
(2) Both A and B
(3) Neither A nor B
(4) A only

33. Vishal walked 25 m towards north. Then he turned right and walks 40 m. Then he turns right and walks another 50 m. Then he turns left and walks 20 m. Finally, he turns left and walks 25 m. In which direction and how many meters is he from the starting position ?

(1) East, 30 m  (2) West, 55 m
(3) East, 60 m  (4) West, 45 m

34. Which satellite was launched first by India's indigenous launching vehicle ?

(1) Bhaskaracharya  (2) Rohini
(3) Saraswathi  (4) Aryabhatta

35. Consider the following:

A. Jakkana wrote Vikramarka Charitra.

B. Srinatha wrote Shodasha Kumara Charitra.

C. Pedakomati Vema Reddy wrote Shabdaratnaakaram.

D. Singhabhoopala wrote Rasaarnava Sudhakaram.

Choose the correct answer.

(1) A and B only
(2) B and D only
(3) A and D only
(4) C and D only

32. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (CBI) కి సంబంధించి, క్రింది వ్యాఖ్యలను పరిగణించండి.

A. ఇది సిబ్బంది శాఖ, సిబ్బంది, పెన్షన్ మరియు ప్రజా ఫిర్యాదుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం క్రింద పనిచేస్తుంది.

B. ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్, 1946 నుండి దర్యాప్తు చేసే అధికారాన్ని సీబీఐ పొందింది.

సరైన వ్యాఖ్య(ల) ను ఎంపిక చేయండి.

(1) B మాత్రమే
(2) A మరియు B రెండూ
(3) A మరియు B రెండూ కావు
(4) A మాత్రమే

33. విశాల్ ఉత్తరం వైపు 25 మీటర్లు నడిచాడు. తరువాత, అతను కుడివైపుకు తిరిగి 40 మీ. నడిచిన తరువాత మళ్ళీ కుడివైపుకు తిరిగి మరో 50 మీ నడిచాడు. ఆ తరువాత అతను ఎడమవైపుకు తిరిగి 20 మీ నడిచి, చివరగా మళ్ళీ ఎడమవైపుకు తిరిగి 25 మీటరు నడిచాడు. అతను ప్రారంభ స్థానం నుండి ఇపుడు ఏ దిశలో, ఎన్ని మీటర్ల దూరంలో ఉన్నాడు ?

(1) తూర్పు, 30 మీ  (2) పడమర, 55 మీ
(3) తూర్పు, 60 మీ  (4) పడమర, 45 మీ

34. భారతదేశ స్వదేశీ ప్రయోగ వాహనం ద్వారా మొదటగా ప్రయోగించిన ఉపగ్రహం ఏది ?

(1) భాస్కరాచార్య  (2) రోహిణి
(3) సరస్వతి  (4) ఆర్యభట్ట

35. కింది వాటిని పరిగణించండి.

A. జక్కన విక్రమార్క చరిత్రను రచించాడు.

B. శ్రీనాథుడు షోడష కుమార చరిత్రను రచించాడు.

C. పెదకోమటి వేమా రెడ్డి శబ్దరత్నాకరం రచించాడు.

D. సింఘభూపాలుడు రసార్ణవ సుధాకరం రచించాడు.

సరియైన సమాధానాన్ని ఎంపిక చేయండి.

(1) A మరియు B మాత్రమే
(2) B మరియు D మాత్రమే
(3) A మరియు D మాత్రమే
(4) C మరియు D మాత్రమే





www.sakshieducation.com

36. Who is Prajakta Koli ?

A. She is UNICEF India's first youth champion for slum children education.

B. She is UNDP India's first youth climate champion.

C. She is a YouTuber known for her channel 'Mostlysane'.

D. She has participated at the UN 2019 International Day of Tolerance.

E. She has released a short film named Khayali Pulao.

Select the correct answer.

(1) B, C, D and E only

(2) A and E only

(3) B, C and D only

(4) A, C, D and E only

37. Match the following agreements, formulas and presidential orders with their respective years of promulgations :

| **Agreements, Formulas and Presidential Orders** | **Year** |
|---|---|
| A. Gentleman's Agreement | 1. 1969 |
| B. Eight-Point Formula of the Prime Minister | 2. 1975 |
| C. Six-Point Formula of the Prime Minister | 3. 1976 |
| D. Presidential Order (AP Public Employment Order) | 4. 1956 |
| | 5. 1972 |

Select the correct answer.

(1) A-4; B-5; C-3; D-1

(2) A-4; B-1; C-5; D-2

(3) A-3; B-2; C-1; D-4

(4) A-4; B-3; C-1; D-5

36. ప్రజక్త కోలి అంటే ఏవరు ?

A. ఈమె మురికివాడల పిల్లల విద్య కోసం ఏర్పడిన UNICEF భారతదేశపు మొదటి యూత్ చాంపియన్.

B. ఈమె UNDP భారతదేశపు మొదటి వాతావరణ మార్పు యూత్ చాంపియన్.

C. ఈమె ఒక యూట్యూబర్, తన చానల్ 'మోస్లి సేన్' ద్వారా ప్రసిద్ధి.

D. ఈమె ఐక్యరాజ్య సమితి 2019 లో నిర్వహించిన అంతర్జాతీయ ఓరిమి దినోత్సవంలో పాల్గొన్నది.

E. ఈమె ఖయాలి పులావ్ అనే ఒక లఘు చిత్రాన్ని విడుదల చేసింది.

సరియైన సమాధానాన్ని ఎంపిక చేయండి.

(1) B, C, D మరియు E మాత్రమే

(2) A మరియు E మాత్రమే

(3) B, C మరియు D మాత్రమే

(4) A, C, D మరియు E మాత్రమే

37. ఈ క్రింది ఒప్పందాలు, సూత్రాలు, రాష్ట్రపతి ఉత్తర్వులను వాటి సంబంధిత జారీచేసిన సంవత్సరాలతో జతపరచుము :

| **ఒప్పందాలు, సూత్రాలు, రాష్ట్రపతి ఉత్తర్వులు** | **సంవత్సరం** |
|---|---|
| A. పెద్ద మనుషుల ఒప్పందం | 1. 1969 |
| B. ప్రధాన మంత్రి ఎనిమిది సూత్రాలు | 2. 1975 |
| C. ప్రధాన మంత్రి ఆరు సూత్రాలు | 3. 1976 |
| D. రాష్ట్రపతి ఉత్తర్వులు (ఆం.ప్ర ప్రభుత్వ ఉద్యోగుల ఉత్తర్వులు) | 4. 1956 |
| | 5. 1972 |

సరియైన సమాధానాన్ని ఎంపిక చేయండి.

(1) A-4; B-5; C-3; D-1

(2) A-4; B-1; C-5; D-2

(3) A-3; B-2; C-1; D-4

(4) A-4; B-3; C-1; D-5

www.sakshieducation.com

38. What are the focus areas identified by the Telangana's AI Framework, 2020 ?

A. Health care
B. Agriculture
C. Mobility
D. Education
E. Law enforcement

Select the correct answer.

(1) A, C and D only
(2) B, C, D and E only
(3) A, B, C, D and E
(4) A, B, C and D only

39. Consider the following statements:

A. Gandhiji's Salt Satyagraha was a signal for the starting of the Civil Disobedience Movement in the country.
B. The Second Round Table Conference was held at Delhi.
C. M. A. Jinnah proposed the 'Two-Nation Theory' in the early part of 1940.
D. 'Do or Die' slogan was given to the people by Gandhiji on the eve of the Non-Cooperation Movement.

Choose the correct answer.

(1) B and C only
(2) C and D only
(3) A and C only
(4) A and B only

40. Read the following statements about Ms. Liz Truss, former Prime Minister of Britain:

A. Ms. Liz Truss became the fourth female Prime Minister of Britain.
B. 47-year-old Ms. Truss belongs to the Conservative Party.
C. Mr. Rishi Sunak, the former Finance Minister lost his leadership bid 67%-33% to Ms. Liz Truss.

Choose the correct statement(s).

(1) A only
(2) A and C only
(3) B and C only
(4) B only

38. తెలంగాణ AI ఫ్రేమ్ వర్క్, 2020 ద్వారా గుర్తించబడిన ఫోకస్ ఏరియాలు ఏవి ?

A. No Ans క్షణ
B. వ్యవసాయం
C. మొబిలిటీ
D. విద్య
E. చట్టాల అమలు

సరియైన సమాధానాన్ని ఎంపిక చేయండి.

(1) A, C మరియు D మాత్రమే
(2) B, C, D మరియు E మాత్రమే
(3) A, B, C, D మరియు E
(4) A, B, C మరియు D మాత్రమే

39. ఈ క్రింది వ్యాఖ్యలను పరిగణించండి.

A. గాంధీజీ ఉప్పు సత్యాగ్రహం దేశంలో శాసనోల్లంఘన ఉద్యమానికి సంకేతాన్నిచ్చింది.
B. రెండో రౌండ్ టేబుల్ సమావేశం ఢిల్లీలో జరిగింది.
C. M.A. జిన్నా 1940 ప్రారంభంలో రెండు దేశాల (ద్విజాతి) సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు.
D. గాంధీజీ ప్రజలకు 'డు ఆర్ డై/దేశానికి విముక్తి చేయండి లేదా ఆ ప్రయత్నంలో చావండి' నినాదంను సహాయనిరాకరణ ఉద్యమం కాలంలోఇచ్చినాడు.

సరైన జవాబును ఎంచుకోండి.

(1) B మరియు C మాత్రమే
(2) C మరియు D మాత్రమే
(3) A మరియు C మాత్రమే
(4) A మరియు B మాత్రమే

40. లిజ్ ట్రస్ బ్రిటిష్ మాజీ ప్రధాన మంత్రి గురించి కింది వ్యాఖ్యలను చదవండి :

A. లిజ్ ట్రస్ బ్రిటన్ యొక్క నాల్గవ మహిళా ప్రధాన మంత్రి.
B. 47 సంవత్సరాల ట్రస్ కంజర్వేటివ్ పార్టీకి చెందింది.
C. మాజీ ఆర్థిక మంత్రి ఋషి సునక్ తన నాయకత్వ పోటీని లిజ్ ట్రస్‌తో 67%-33% తో కోల్పోయాడు.

సరైన వ్యాఖ్యా(ల)ను ఎంపిక చేయండి.

(1) A మాత్రమే
(2) A మరియు C మాత్రమే
(3) B మరియు C మాత్రమే
(4) B మాత్రమే





www.sakshieducation.com

41. Which of the following are the observations of Srikrishna Committee ?
   A. The upper castes in Rayala Seema and Coastal Andhra are vehemently against the idea of dividing the state.
   B. There is a large-scale involvement of students including those from Dalits and backward castes in the Telangana movement.
   C. Telangana movement can be interpreted as a desire for greater democracy and empowerment within a political unit.
   D. The Telangana movement does pose a threat to national unity if it continued for longer period of time.

   Select the correct answer.
   (1) A and D only
   (2) B, C and D only
   (3) A, B, C and D
   (4) A, B and C only

42. Which of the following is NOT a scheme/ yojana/programme meant for roadways infrastructure in India ?
   (1) Prime Minister Bharat Jodo Pariyojana (PMBJP)
   (2) Pradhan Mantri Vaya Vandana Yojana (PMVVY)
   (3) Bharatmala Pariyojana
   (4) Setu Bharatam Programme

43. Vivek is the brother of Krishna. Bharathi is the sister of Abhishek. Krishna is the son of Bharathi. How is Vivek related to Bharathi ?
   (1) Son (2) Father-in-law
   (3) Brother (4) Nephew

44. Match the following :

| | |
|---|---|
| A. Rubber | 1. Resin |
| B. Amber | 2. Bark |
| C. Quinine | 3. Rhizome |
| D. Haldi | 4. Gum |
| | 5. Latex |

   Choose the correct answer.
   (1) A-1; B-5; C-4; D-2
   (2) A-5; B-4; C-1; D-2
   (3) A-5; B-2; C-1; D-3
   (4) A-5; B-1; C-2; D-3

41. ఈ క్రింది వాటిలో శ్రీకృష్ణ కమిటీ పరిశీలనలు ఏవి ?
   A. రాష్ట్ర విభజనను రాయలసీమ, కోస్తా ఆంధ్రలోని అగ్ర వర్ణాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.
   B. తెలంగాణ ఉద్యమంలో దళితులు, వెనుకబడిన వర్గాలతో సహా పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొంటున్నారు.
   C. ఒక రాజకీయ విభాగంలో చెలరేగిన ఈ తెలంగాణ ఉద్యమాన్ని ఒక గొప్ప ప్రజాస్వామ్య, సాధికారత ఆకాంక్షగా వ్యాఖ్యానించవచ్చు.
   D. తెలంగాణ ఉద్యమం ఎక్కువ కాలం కొనసాగితే అది జాతీయ సమైక్యతకు ముప్పు కాగలదు.

   సరియైన సమాధానాన్ని ఎంపిక చేయండి.
   (1) A మరియు D మాత్రమే
   (2) B, C మరియు D మాత్రమే
   (3) A, B, C మరియు D
   (4) A, B మరియు C మాత్రమే

42. కింది వాటిలో భారతదేశంలో రోడ్డు మార్గాల అవస్థాపన సదుపాయాల కొరకు ఉద్దేశించిన పథకం/యోజన/ప్రోగ్రాం కానిది ఏది ?
   (1) ప్రధాన మంత్రి భారత్ జోడో పరియోజన (PMBJP)
   (2) ప్రధాన మంత్రి వయ వందన యోజన (PMVVY)
   (3) భారత్‌మాల పరియోజన
   (4) సేతు భారతం ప్రోగ్రాం

43. వివేక్ , కృష్ణ యొక్క సోదరుడు. భారతీ, అభిషేక్ యొక్క సోదరి. కృష్ణ, భారతి యొక్క కుమారుడు అయితే వివేక్, భారతికి ఏమవుతాడు ?
   (1) కొడుకు (2) మామగారు
   (3) సోదరుడు (4) మేనల్లుడు

44. ఈ క్రింది వాటిని జతపరచుము.

| | |
|---|---|
| A. రబ్బరు | 1. రెసిన్ |
| B. అంబర్ | 2. బెరడు |
| C. క్వినైన్ | 3. రైజోమ్ |
| D. పసుపు | 4. బంక |
| | 5. లేటెక్స్ |

   సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి.
   (1) A-1; B-5; C-4; D-2
   (2) A-5; B-4; C-1; D-2
   (3) A-5; B-2; C-1; D-3
   (4) A-5; B-1; C-2; D-3

www.sakshieducation.com

45. The TSR Subramanian Committee (2014) is associated with which of the following ?

(1) Review the processes, laws and acts of the Ministry of Environment, Forest and Climate Change

(2) Dissolution of Muslim Marriage Act

(3) Review the processes, laws and acts of the Ministry of Human Resources Development

(4) India's efforts to counter internal and external terrorism

46. Who among the following Asafjahi rulers used the title 'Nizam' for the first time ?

(1) Nizam Ali Khan (2) Muzaffar Jung

(3) Sikandar Jhah (4) Nizam-ul-Mulk

47. Match the following :

| | |
|---|---|
| A. Kakaori Rail Looting | 1. Bhagat Singh |
| B. Killing of Sanders, the Police Officer | 2. Chandrasekhar Azad |
| C. Bomb explosion at the train in which the Viceroy was travelling | 3. Ramprasad Bismil |
| | 4. Surya Sen |

Choose the correct answer.

(1) A-4; B-1; C-3 (2) A-3; B-1; C-2

(3) A-3; B-4; C-1 (4) A-1; B-3; C-2

48. Read the following pairs about the International Literacy Day (ILD) :

A. International Literary Day (Month and Date): September 8

B. Organisation of ILD : UNESCO

C. Theme of ILD 2022 : Literacy teaching and learning in crisis and beyond

Choose the correct pairs.

(1) A and B only

(2) A, B and C

(3) B and C only

(4) A only

45. TSR సుబ్రమణియన్ కమిటీ (2014) కింది వాటిలో దేనికి సంబంధించినది ?

(1) పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ ప్రక్రియలు, చట్టాలను సమీక్షించడం

(2) ముస్లిం వివాహ చట్టం రద్దు

(3) మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రక్రియలు, చట్టాలను సమీక్షించడం

(4) అంతర్గత, బాహ్య ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి భారతదేశపు ప్రయత్నాలు

46. కింది అసఫ్‌జాహీ పాలకుల్లో మొదటిసారిగా 'నిజాం' అనే బిరుదును ఎవరు ఉపయోగించారు ?

(1) నిజాం అలీ ఖాన్ (2) ముజాఫర్ జంగ్

(3) సికందర్ ఝా (4) నిజాం ఉల్ ముల్క్

47. కింది వాటిని జతపరచుము.

| | |
|---|---|
| A. కకోరి రైలు దోపిడి | 1. భగత్ సింగ్ |
| B. పోలీస్ అధికారి సాండర్స్ హత్య | 2. చంద్రశేఖర్ ఆజాద్ |
| C. వైస్రాయ్ ప్రయాణిస్తున్న రైలుపై బాంబు దాడి | 3. రాంప్రసాద్ బిస్మిల్ |
| | 4. సూర్య సేన్ |

సరియైన సమాధానాన్ని ఎంపిక చేయండి.

(1) A-4, B-1, C-3 (2) A-3, B-1, C-2

(3) A-3, B-4, C-1 (4) A-1, B-3, C-2

48. అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవంకు సంబంధించి కింది జతలను చదవండి.

A. అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం (నెల మరియు తేదీ) : సెప్టెంబర్ 8

B. అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని నిర్వహించే సంస్థ : యునెస్కో (UNESCO).

C. అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం 2022 థీమ్ : సంక్షోభంలో మరియు ఆ తరువాత బోధనా మరియు అభ్యాసం.

సరైన జతలను ఎంపిక చేయండి.

(1) A మరియు B మాత్రమే

(2) A, B మరియు C

(3) B మరియు C మాత్రమే

(4) A మాత్రమే

www.sakshieducation.com

49. In a class of 40 persons, Aniketh secured $20^{th}$ rank, if the maximum scorer of the class was given $1^{st}$ Rank. If the $1^{st}$ rank is given to the minimum scorer of the class, Advaith secures $15^{th}$ rank. Ankith's rank is exactly in the middle of these two. What will be the rank of Ankith, if the $1^{st}$ rank is given to the maximum scorer of the class ?

(1) 17 (2) 23

(3) 22 (4) 25

50. Which of the following districts of Telangana have the border with Chhattisgarh ?

A. Jayashankar-Bhupalapalli

B. Bhadradri-Kothagudem

C. Khammam

D. Mulugu

Select the correct answer.

(1) A, C and D only

(2) A, B and D only

(3) B, C and D only

(4) A, B and C only

51. In a code language, if WINTER can be written as 8150241932, how can SUMMER be written ?

(1) 81531311291 (2) 81581311391

(3) 81531311391 (4) 82431311291

52. 'Agreement for Co-operation between the Government of India and the Government of the United States of America concerning Peaceful Uses of Nuclear Energy' is also known as :

(1) 122 Agreement (2) 123 Agreement

(3) 124 Agreement (4) 121 Agreement

53. If + means ÷, – means +, ÷ means × and × means –, then what is the value of the following ?

$20 \times (4 \div 6 - 4 + 2)$

(1) –20 (2) –6

(3) –26 (4) 6

49. 40 మంది వ్యక్తులు గల ఒక తరగతిలో, క్లాస్‌లో గరిష్ఠ స్కోర్ సాధించిన వ్యక్తికి 1 వ ర్యాంక్ ఇస్తే, అనికేత్ 20 వ ర్యాంక్ సాధించాడు. తరగతిలో కనిష్ఠ స్కోర్ సాధించిన వ్యక్తికి 1 వ ర్యాంక్ ఇస్తే, అద్వైత్ 15 వ ర్యాంక్ సాధించాడు. అంకిత్ ర్యాంక్ సరిగ్గా ఈ రెండింటి మధ్యలో ఉంది. తరగతిలో గరిష్ఠ స్కోర్ సాధించిన వ్యక్తికి 1వ ర్యాంక్ ఇస్తే అంకిత్ ర్యాంక్ ఎంత ?

(1) 17 (2) 23

(3) 22 (4) 25

50. తెలంగాణలోని ఈ క్రింది ఏ జిల్లాలు ఛత్తీస్‌ఘడ్‌తో సరిహద్దులు కలిగి ఉన్నాయి ?

A. జయశంకర్ - భూపాలపల్లి

B. భద్రాద్రి - కొత్తగూడెం

C. ఖమ్మం

D. ములుగు

సరైన జవాబును ఎంచుకొనుము.

(1) A, C మరియు D మాత్రమే

(2) A, B మరియు D మాత్రమే

(3) B, C మరియు D మాత్రమే

(4) A, B మరియు C మాత్రమే

51. ఒక కోడ్ భాషలో, WINTER ని 8150241932 అని రాస్తే SUMMER అని ఎలా రాయవచ్చు ?

(1) 81531311291 (2) 81581311391

(3) 81531311391 (4) 82431311291

52. అణు శక్తి శాంతియుత ఉపయోగాలకు సంబంధించి భారత ప్రభుత్వం, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా ప్రభుత్వం మధ్య సహకార ఒప్పందం ఈ విధంగా కూడా పిలువబడుతుంది.

(1) 122 ఒప్పందం (2) 123 ఒప్పందం

(3) 124 ఒప్పందం (4) 121 ఒప్పందం

53. ఒక వేళ + అంటే ÷, – అంటే +, ÷ అంటే × మరియు × అంటే – అయితే ఈ క్రింది దాని విలువ ఎంత ?

$20 \times (4 \div 6 - 4 + 2)$

(1) –20 (2) –6

(3) –26 (4) 6

www.sakshieducation.com

54. The National Disaster Response Force (NDRF) consists of battalions from which of the following organisations ?

A. Border Security Force

B. Central Industrial Security Force

C. Central Reserve Police Force

D. Central Air Force

E. Central Naval Force

Select the correct answer.

(1) B, D and E only

(2) A, C, D and E only

(3) A, B, C and D only

(4) A, B and C only

55. Consider the following statements :

A. The official language of the Indian Union shall be Hindi in the Brahmi script.

B. The Constitution recognizes English as the primary language of the Supreme Court and the High Courts.

Select the correct statement/s.

(1) B only

(2) Both A and B

(3) Neither A nor B

(4) A only

56. Match the following :

| Movement | State |
| --- | --- |
| A. Punnapara Valayar Movement | 1. Kerala |
| B. Tebhaga Movement | 2. Bengal |
| C. Eka Movement | 3. Uttar Pradesh |
| D. Champaran Satyagraha | 4. Bihar |

Choose the correct answer.

(1) A-2; B-1; C-4; D-3

(2) A-4; B-3; C-1; D-2

(3) A-3; B-4; C-2; D-1

(4) A-1; B-2; C-3; D-4

54. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (NDRF) ఈ క్రింది ఏ సంస్థలకు సంబంధించిన వారితో బెటాలియన్లను కలిగి ఉన్నది ?

A. సరిహద్దు భద్రతా దళం

B. కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం

C. కేంద్ర రిజర్వ్ పోలీస్ దళం

D. కేంద్ర వాయు దళం

E. కేంద్ర నావికా దళం

సరియైన సమాధానాన్ని ఎంపిక చేయండి.

(1) B, D మరియు E మాత్రమే

(2) A, C, D మరియు E మాత్రమే

(3) A, B, C మరియు D మాత్రమే

(4) A, B మరియు C మాత్రమే

55. కింది వ్యాఖ్యలను పరిగణించండి.

A. భారత యూనియన్ యొక్క అధికారిక భాష బ్రాహ్మీ లిపిలో హిందీగా ఉండాలి.

B. సుప్రీంకోర్టు, హైకోర్టులలో రాజ్యాంగం ఆంగ్లాన్ని ప్రాథమిక భాషగా గుర్తిస్తుంది.

సరియైన వ్యాఖ్య(ల) ను ఎంపిక చేయండి.

(1) B మాత్రమే

(2) A మరియు B రెండూ

(3) A మరియు B రెండూ కావు

(4) A మాత్రమే

56. కింది వాటిని జతపరచండి.

| ఉద్యమం | రాష్ట్రం |
| --- | --- |
| A. పున్నపర వళయార్ ఉద్యమం | 1. కేరళ |
| B. తెభాగ ఉద్యమం | 2. బెంగాల్ |
| C. ఏక ఉద్యమం | 3. ఉత్తర ప్రదేశ్ |
| D. చంపారన్ సత్యాగ్రహం | 4. బీహార్ |

సరియైన జవాబును ఎంచుకోండి.

(1) A-2; B-1; C-4; D-3

(2) A-4; B-3; C-1; D-2

(3) A-3; B-4; C-2; D-1

(4) A-1; B-2; C-3; D-4

www.sakshieducation.com

57. Match the following marriage assistance schemes of states in India.

| Name of the Scheme/Yojana | State Name |
|---|---|
| A. Bidaai (Shaadi Scheme) | 1. Haryana |
| B. Mukhya Mantri Kanya Vivah/ Nikah Yojana | 2. Karnataka |
| C. Mukhya Mantri Vivah Shagun Yojana | 3. Madhya Pradesh |
| | 4. Uttar Pradesh |

Choose the correct pairs.

(1) A-2; B-4; C-3 (2) A-1; B-3; C-4
(3) A-3; B-2; C-1 (4) A-2; B-3; C-1

58. Who was the last ruler of the Qutub Shahi Kingdom ?

(1) Abul Hasan Tanesha
(2) Sultan-Mohammed Shah
(3) Jamshed Shah
(4) Abdullah Qutub Shah

59. In India, the first shore-based iron and steel plant is located at

(1) Visakhapatnam (2) Chennai
(3) Mangalore (4) Kochi

60. Who among the following did NOT participate in the Vandemataram Movement of 1938 in Hyderabad ?

(1) Achyuta Reddy
(2) Madapati Hanumantha Rao
(3) Devulapalli Venkateswara Rao
(4) P.V. Narasimha Rao

61. Which of the following Presidents of the then Soviet Union had taken the decision to pull out Soviet army from Afghanistan in 1988 ?

(1) Mikhail Gorbachev
(2) Nikita Khrushchev
(3) Boris Yeltsin
(4) Leonid Brezhnev

57. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో అమలులో ఉండిన కింది వివాహ సహాయ పథకాలను జతపరచండి.

| పథకం/యోజన పేరు | రాష్ట్రం పేరు |
|---|---|
| A. బిదాయి (షాది స్కీమ్) | 1. హర్యానా |
| B. ముఖ్యమంత్రి కన్య వివాహ/నిఖా యోజన | 2. కర్ణాటక |
| C. ముఖ్యమంత్రి వివాహ షగున్ యోజన | 3. మధ్యప్రదేశ్ |
| | 4. ఉత్తర్ ప్రదేశ్ |

సరైన జతలను ఎంపిక చేయండి.

(1) A-2; B-4; C-3 (2) A-1; B-3; C-4
(3) A-3; B-2; C-1 (4) A-2; B-3; C-1

58. కుతుబ్‌షాహీ రాజ్యానికి చివరి పాలకుడు ఎవరు ?

(1) అబుల్ హసన్ తానిషా
(2) సుల్తాన్-మహమ్మద్ షా
